# వ్యవసాయ రంగానికి పెద్దపీట

- దేశ వ్యాప్తంగా మంచి పేరు తీసుకొచ్చా.. • కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కష్టాలే..
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి • పెద్దమందడి మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

పెద్దమందడి, నవంబర్ 25 : తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడంతో దేశం, రాష్ట్రంలో వ్యవసాయ మంత్రిగా వ్యవసాయానికి మంచి పేరు తీసుకొచ్చిన ఘనత దక్కిందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జగత్‌పల్లి, మనిగిల్ల, మోజర్ల, మద్దిగట్ల, అమ్మపల్లి, చెరువుకొమ్ముతండా, అల్వాల, చిన్నమందడి, దొడగుంటపల్లి, అనకాయపల్లి తండా, పెద్దమందడి మండలకేంద్రంలో రోడ్‌షో, ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల అభ్యున్నతి కోసం వ్యవసాయాన్ని బలోపేతం చేయడం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, అందులో భాగంగానే రైతులకు ఉచిత 24గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా తదితర వంటివి అమలు చేశారన్నారు. 50ఏండ్లు ఏలిన కాంగ్రెస్ రాజ్యాన్ని చూశారు.. తొమ్మిదిన్నరేండ్లుగా సీఎం కేసీఆర్ పాలనను చూశారు. ఎవరి పాలన మంచిగుందో ప్రజలు ఆలోచించాలన్నారు. కరెంట్‌ను పట్టుకుంటే ఏ విధంగా చనిపోతామో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కూడా అలానే ఉంటుందన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కష్టాలు తప్పా ఏమి ఉపయోగం ఉండదన్నారు. తెలంగాణలో కోటి10లక్షల ఎకరాల్లో యాసంగి, వానకాలంలో వరి పంటలు పండిస్తూ దేశానికి అన్నం పెట్టే పరిస్థితికి తీసుకొచ్చామన్నారు. నేడు దేశంలోనే వరిపంట సాగులో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ ఏర్పాటు కాకముందు 10 ఏండ్ల కాంగ్రెస్ హయాం లో రాష్ట్రంలో 24వేల మందికే ఉద్యోగాలు ఇచ్చారని తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో లక్షా62వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ హయాంలో కరెంట్ లేక పరిశ్రమలు మూతపడడంతో ఎంతో మంది చదువుకున్న యువకులు ఖాళీగా ఉండేవారని, స్వరాష్ట్రంలో పరిశ్రమలను



పెద్దమందడి రోడ్‌షోలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, ప్రజలు

ప్రోత్సహిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం 6.30లక్షల కంప్యూటర్ ఉద్యోగాలు వచ్చాయని ఆ ఘనత సీఎం కేసీఆర్‌ది కాదా అని ప్రశ్నించారు. గ్రామాల్లో పొలాలకు బాటలు లేకపోతే సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో ఫార్మేషన్ రోడ్లు కూడా వేసి రైతులకు బాసటగా నిలుస్తున్నామన్నారు. రైతుబంధును ఆపాలని కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈసీ రైతుల బాగోగుల కోసం అనుమతి ఇచ్చిందని రైతులందరికీ రైతుబంధు వేస్తామన్నారు. రుణమాఫీ 90శాతం పూర్తయ్యిందని ఇంకా 10శాతం ఉందని, కేవలం రూ.4వేల కో ట్లు పడాల్సి ఉందన్నారు. అదికూడా త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆసరాగా



పెద్దమందడి ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

నిలుస్తున్నామని, దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకుసాగుతున్నామని, మిగిలిపోయిన పనులు కూడా చేయాల్సి ఉందని అందుకు ప్రజలు బీఆర్ఎస్‌ని మరోసారి గెలి పించాలన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

మండలంలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన 10మంది బీజేపీ నాయకులు శనివారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

### గులాబీ గూటికి ..

వనపర్తి, నవంబర్ 25 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ కోకన్వీనర్ జింకల కృష్ణయ్య శనివారం మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో ఆయనతోపాటు బీజేపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కరీం, అలాగే తాడిపర్తి గ్రామం నుంచి పేరి లోకనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వనజ, రాము, అడ్డాకుల శంకరయ్య ఆధ్వర్యంలో ఆటో యూనియన్ కార్మికులు మేఘ రాజు, తిరుపతయ్య, స్వామి, నీలయ్య, వాసుతోపాటు 30మంది, పెబ్బేరు జనసేన కార్యదర్శి పాతపల్లి గ్రామ జనసేన అధ్యక్షుడు రవి కుమార్, దస్తగిరి, లక్ష్మన్న, ఆశన్నలు మంత్రి సమక్షంలో గులాబీగూటికి చేరారు. ఈ సందర్భంగా జింకల కృష్ణయ్య మాట్లాడుతూ బీజేపీలో సామాజిక న్యాయం అంటూనే బీఫాంలను అమ్ముకోవడం చాలా బాధాకరమైన అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పదేండ్లుగా జరుగుతున్న అభివృద్ధి చూసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్ చేరినట్లు తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కన్న ఇంత గొప్పగా అభివృద్ధి చేసి ప్రభుత్వం లేదు. నా రాజకీయ జీవితంలో ఎవరూ ఆయనకు సాటిరారు. బీఆర్ఎస్ మూడోసారి గెలిపించి తెలంగాణ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికారి ప్రతినిధి వాకిటి శ్రీధర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుయాదవ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ నాగేంద్రంయాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్ గౌడ్, మీడియా కన్వీనర్ అశోక్, సర్పంచులు అనంతమ్మ, సరిత, సువర్ణమ్మ, లక్ష్మి, ఎంపీటీసీలు కురుమయ్య, బీఆర్ఎస్ నా యకులు నాగం తిరుపతి రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మన్యపురెడ్డి, శ్రీనివాసులు, నీలస్వామి, భాస్కర్, వాల్మీకి సునీల్, శ్రీను, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### పంట బాగుంది..

పెద్దమందడి మండలంలో ఎన్నికల ప్రచారంలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలో మద్దిగట్ల శివారులో పత్తి పొలంలో పనిచేస్తున్న కూలీలు కనిపించడంతో ప్రచారం వాహనం దిగి వారి వద్దకు వెళ్లారు. పత్తి తీస్తున్న చిమనగుంటపల్లికి చెందిన కూలీలతో మాట్లాడారు. పంట బాగుంది.. నాణ్యమైన పత్తి పండించారని అక్కడే రైతు కృష్ణయ్యను అభినందించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

- ఫొటోగ్రాఫర్ వనపర్తి, నవంబర్ 25



# కర్ణాటకలో చేసిన తప్పిదం ఇక్కడి ప్రజలు చేయొద్దు

- దేవరకద్రలో గెలిచేది కారే
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 25 : కర్ణాటక ప్రజ లు కాంగ్రెస్‌కు ఓటు వేసి పెద్ద తప్పు చేశారని, తెలంగాణ ప్రజలు అలాంటి తప్పిదం చేయొద్దని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని అమడబాకుల, సత్యహళ్లి, భూత్కూర్, అప్పరాల, పామాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేండ్ల తెలంగాణ ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశామని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవ చేశానని తెలిపారు. అందుకని ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి, రైతుబంధు వంటి పథకాలు పేదలకు సౌకర్యంగా ఉందన్నారు. నియోజకవర్గంలో గెలిచేది కారేనని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వాసుదేవారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, బుచ్చన్న, శశిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గోవిందనాయుడు పాల్గొన్నారు.



కొత్తకోట ప్రచారంలో నాగలి తో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



పెబ్బేరులో నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రావుల

# మిగిలింది మూడు రోజులే..

- కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- నిరంజన్‌రెడ్డి గెలుపు ఖాయం
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

పెబ్బేరు, నవంబర్ 25 : 'ఎన్నికల ప్రచారానికి ఇక మిగిలింది మూడు రోజులు మాత్రమే..ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి' అని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం శ్రీరంగాపురంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తూ ఆయన పెబ్బేరులో కొద్దిసేపు ఆగి ముఖ్యనాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఈ మూడు రోజులు చాలా కీలకమైనవని, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసర ముందని సూచించారు. ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయాలని..ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర అభ్యర్థులతో పోలిస్తే నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారంలో ముందుందని, ప్రజలు కూడా పార్టీకి మద్దతునిస్తున్నారని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలుపు ఖాయమని, రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వనం రాములు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విశ్వరూపం, సీనియర్ నాయకులు ఆర్‌బీ ఆంజనేయులు సాగర్, రాజశేఖర్, సాయినాథ్, వేణుయాదవ్, సంతోష్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం


శ్రీరంగాపూర్, నవంబర్ 25 : అభివృద్ధికి పట్టం కట్టి , రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీరంగాపురం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ఆరునెలలకు ఒక సీఎం మారే కాంగ్రెస్ కావాలా.. అభివృద్ధి ప్రదాత కేసీఆర్ ప్రభుత్వం కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం రైతు బీమా, రుణమాఫీ, రైతుబంధు, దళిత బంధు, పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో కార్యకర్తలు పాటించాల్సిన నియమాలపై సూచనలు చేశారు. అందరూ కలిసికట్టుగా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్‌కి మెజార్టీ తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గౌడ నాయక్, సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు పృధ్వీరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.




వ్యక్తి నుంచి నగదు స్వాధీనం చేసుకున్న అధికారులు

# రూ.7లక్షల నగదు పట్టివేత

కొత్తకోట, నవంబర్ 25 : మండలంలోని పాలెం గ్రామం వద్ద రూ.7లక్షల నగదును ఎస్ఎస్‌టీ అధికారి కృష్ణ శనివారం రాత్రి పట్టుకున్నట్లు తెలిపారు. ఆయన కథనం ప్రకారం బలిద్‌పల్లి నుంచి ఒక వ్యక్తి కారును వేగంగా నడుపుతుండడడంతో అతడిని వెంబడించారు. అయితే కారు పాలెం సమీపంలోకి రాగానే కారును రోడ్డు అవతలి వైపునకు తీసుకెళ్లి బ్రిడ్జి కింద ఆపారు. అందులో శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి ఉన్నాడు. మరో వ్యక్తి కారులో ఉన్న డబ్బులను తీసుకొని పారిపోయాడు. కారులో ఉన్న వ్యక్తిని విచారించగా కిరణ్ అనే వ్యక్తి డబ్బులను తీసుకెళ్లాడని తెలిపాడు. రెండు గంటలపాటు అధికారులు విచారించగా మరో వ్యక్తితో రూ.7లక్షలను పంపించారు. తాను సివిల్ కాంట్రాక్టు పనుల నిమిత్తం ఈ నగదును తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఆ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



పట్టుబడిన నగదు